## న్యాయం చేసే వరకు పోరాటం చేస్తాం : భూ బాధితులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కలెక్టరేట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరి హారంచెల్లించలేదని నిరసిస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎక్కి భూబాధితులు నిరసన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణం కోసం కొండపా క మండల పరిధిలోని దుద్దెడ, రాంపల్లి గ్రామాల శివారులోని సర్వే నంబరు 663,143 రైతుల నుంచి ప్రభుత్వం భూ మిని సేకరించింది. కలెక్టరేట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు కుటుంబంలో ఒకరికి ఉద్యో గం, 200 గజాల ఇంటి స్థలంతో పాటు బోరుబావులకు, పంటలతోటల కు నష్టపరిహారం ఇస్తామని అప్పటి కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. తమ కు న్యాయం చేయాలని పలు మార్లు అధికారులు విన్నవిం చిన ఫలితం మాత్రం దక్కడం లేదన్నారు. ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన భూ బాధితులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో చేసేదేమిలేక తమకు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయ భవనం ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న పోలీసులు భూ బాధితులకు నచ్చజెప్పి నిరసన శాంతింపజేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. తమకు న్యాయం చేయ కుంటే అందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు.




## క్రీడలతో మానసిక ఉల్లాసానికి దోహదం :అదనపు కలెక్టర్

**మెదక్ అర్బన్, మే15 ప్రభాతవార్త:** క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. సోమవారం స్థానిక బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడలను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని, తద్వారా శారీరకంగా ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఎంతో ఉల్లాసవంతంగా తదుపరి దినచర్యలలో చురుకుగా భాగస్వాములు కావచ్చని అన్నారు. నేటి నుండి మూడు రోజుల పాటు ఆరు అంశాలలో మండల స్థాయిలో నిర్వహించే వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు జిల్లా స్థాయిలో ఈ నెల 22 నుండి 24 వరకు నిర్వహించనున్నామని అన్నారు. యువత మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాలీబాల్ త్రో చేస్తూ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయితీ అధికారి రాజేంద్ర ప్రసాద్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస ఎవరికీ పట్టదా?

**లారీలు లేక ఆటోల్లో ధాన్యం తరలింపు**
**గోదాంల ముందర 200 లారీలు**
**ఐకేపీ సెంటర్ల వద్దు ఆటోలపై తరలింపు**
**అధికారుల మధ్య సమన్వయ లోపం**



గోదాం ముందర నిలిచిన లారీలు

**మెదక్ రూరల్, మే15 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి సీఎంఆర్ ద్వారా ధాన్యాన్ని సేకరించి రైస్‌మిల్లర్లకు ఇచ్చి వారి ద్వారా బియ్యా న్ని నిరుపేదలకు ఇచ్చే రేషన్, కేంద్ర ప్రభుత్వానికి ఎఫ్‌సీఐ ద్వారా అందజేస్తుంది. ఈ ప్రక్రియ తెలంగాణ ప్రభుత్వం ఏ ర్పాటైన నాటి నుండి దిగ్విజయంగా కొనసాగుతుంది. అయి తే వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల గత సంవత్సరం రబీకి సంబంధించిన బియ్యాన్ని మిల్లర్ల ద్వారా సేకరించడానికి మే 31 వరకు గడువు రైస్ మిల్లర్లకు విధించారు. ఇదే సమయంలో ఈ సంవత్సరం రబీ వరి ధాన్యాన్ని ఐకేపీల ద్వారా రైసన మిల్లర్లకు ఇవ్వడానికి అన్ని గ్రామాల్లో సెంటర్లు ప్రారంభించారు. అయితే ప్రారంభం లోనే అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచిపోయి రైతులకు వెల కట్టలేని నష్టం జరిగింది. ఇదే సమయంలో రైస్ మిల్లర్ల ద్వారా సేకరించాల్సిన గత సంవత్సరం రబీ బియ్యాన్ని ఈ నెల 31 వరకు సీఎంఆర్‌కు అందజేయాలని కలెక్టర్ రాజ ర్షిసా మిల్లర్లతో పలుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి 31వ తేదీ లోపు రబీ బియ్యాన్ని అందజేయాల్సినంది అధికారు లు, మిల్లర్లకు తెలియజేశారు. 31వ తేదీ తరువాత మిల్లర్లు బియ్యం తాము ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇస్తే 25 శాతం అప రాధ రుసుముగా వసూలు చేస్తామని అల్టిమేటం జారీ చేశా రు. మెదక్ జిల్లాలోనే పలు గోదాముల్లో 200 లారీలకు పై గా బియ్యాన్ని నింపుకున్న లారీలు గత 20 రోజులుగా గోదాముల దగ్గర పడిగాపులు కాస్తున్నాయి. లారీలు లేక ఐకేపీ సెంటర్లలో ఆటోల ద్వారా, ట్రాక్టర్ల ద్వారా రైతులు ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించడానికి ఇబ్బందులు పడు తుండగా కలెక్లర్ విధించిన గడువు మేరకు బియ్యాన్ని గోదా లకు ఇవ్వాలని రైస్ మిల్లర్లు మూకుమ్మడిగా 200 లారీలలో బియ్యాన్ని గోదాములకు తరలించారు. అవి 25 రోజుల నుండి సివిల్ సప్లై, మార్కెటింగ్, క్వాలిటీ ఇన్స్‌పెక్టర్ల సమ న్వయ లోపంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న గోదాముల్లో లారీలు ఆగిపోయాయి. లారీలు లేక వరి ధాన్యాన్ని తరలించలేక ఐకేపీ సెంటర్ల నిర్వాహకులు ఇబ్బందులు పడుతుంటే, సి బ్బంది లేరు, ఉన్నవారు లీవ్‌లో ఉన్నారంటూ మార్కెటింగ్, గోదాంల ఆఫీసర్లు పొంతన లేని సమాధానాలు చెబుతూ గోదాంల ముందు లారీలను నిలిపివేశారు. నర్సాపూర్‌లో 52, మెదక్ ఏఎంసీ 30, కౌడిపల్లి 14, కొల్చారం 16 ఇలా జిల్లా వ్యాప్తంగా పలు గోదాముల్లో 200 పైగా లారీలను నిలిపివేశారు. ఈ లారీల్లోని బియ్యాన్ని త్వరగా ఖాళీ చేస్తే లారీలను ఐకేపీ సెంటర్లను తరలివచ్చని లారీ ఓనర్స్, ఐకేపీ నిర్వాహకుల అభిప్రాయం. ఈ విషయాన్ని అధికా రుల ద్వారా కలెక్టర్‌కు చేరవేయాలని ప్రయత్నించినప్పటికీ ఎవరికి వారే.. యమునా తీరే అన్న చందంగా అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల రైతన్నలు ఇబ్బందులు పడు తున్నారు. అకాల వర్షాలతో సగం పంట నష్టపోయినా, మిగితా సగాన్ని తరలించడానికి లారీలు అందుబాటులో లేక రైతన్నలు ఐకేపీ సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ విషయమై గోదాముల డీఎంలను సంప్రదిస్తే సిబ్బంది లోపంతో తాము లారీలను ఖాళీ చేయలేకపోతూన్నమని, ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఈ లారీల ఖాళీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తే 200 పైగా లారీలు ఐకేపీ సెంటర్ల ద్వా రా రైతన్నలకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యాన్ని తర లించవచ్చని లారీ ఓనర్స్, రైతన్నలు, ఐకేపీ నిర్వాహకులు తెలిపారు.

## అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి



కలెక్టరేట్‌లో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అకాల వర్షాలతో పంటలు నష్టపో యిన రైతులను ప్రభుత్వం వెంటనే అదుకోవాలని డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, పీసీసీ కిసాన్ కాం గ్రెస్ సమన్వయకర్త నాయిని నర్సింహరెడ్డిలు అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకా ల వర్షాలతో పంటలు నష్టపోయి రోజులు గడుస్తున్నా నేటీ వరకు ఒక్క రైతుకు ఒక్క రూపాయి సహాయం అందలేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటీకి ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేల అర్థిక సహాయం అం దించాలన్నారు. రైతులను అదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. అకాల వర్షాలతో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలన్నారు. ధాన్యం కొనుగోలు అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు పంట నష్టపరిహారం చెల్లిం చడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు. పార్టీ నాయకులు కలిమొద్దీన్, ప్రసా ద్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనండి.. రైతులను ఆదుకోండి

**-జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి**



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి దృశ్యం

**సంగారెడ్డి టౌన్, మే 15, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన అవసరం తెలం గాణ ప్రభుత్వంపై ఉందని డిసిసి అధ్యక్షులు తూర్పు నిర్మాల జగా రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం లోని కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలసి నిర్మ లరెడ్డి కలెక్టర్‌క వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా తూ ర్పు నిర్మలరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో తడిసిన ధాన్యంను ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అందరికి అన్నం పెట్టే అన్నదాతలు రోడ్డు పాలు కాకుండా ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన అన్ని పంటలు కొనాలని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి అనంతకిషన్, కూనా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు ఐఓసిల నిర్మాణాలు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్**



మర్కుక్‌లో ఐఓసి భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**మర్కుక్/జగదేవ్‌పూర్/ములుగు, మే 15 (ప్రభాతవార్త):**
గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత కార్యాలయాల భవనాల నిర్మాణ పనులను గడువులోపు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ కాంట్రాక్టర్లకు సూచించారు. సోమవారం మర్కుక్, జగదేవ్‌పూర్, ములుగు మండలకేంద్రాలలో నూతనంగా నిర్మితమవుతున్న సమీకృత కార్యాలయ సముదాయా లను క్షేత్రస్థాయిలో అకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి రూ.5 కోట్ల చొప్పున కేటాయించి ఈ సమీకృత కార్యాలయాలను నిర్మించడం జరుగు తుందని తెలిపారు. మర్కుక్ మండలంలో నిర్మిస్తున్న ఐఓసి కార్యాలయానికి మరియు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమికి ప్రహారీ నిర్మించాలని, విద్యుత్ కనెక్షన్లు, వాటర్ ట్యాంకులు, సంప్ నిర్మా ణం, తాగునీటికి మిషన్ భగీరథ సౌకర్యం కల్పించాలని నిర్మాణ ఏజెన్సీకి సూచించారు. ములుగు మండలకేంద్రంలో నిర్మిస్తున్న ఐఓసి భవన నిర్మాణ పనులు చేపట్టి 6 నెలలు గడుస్తున్నా ఎలాం టి పురోగతి లేదని అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌తో గట్టిగా మాట్లాడి చేయని యెడల మరో కాంట్రాక్టర్‌కు నిర్మాణ పనులు అప్పగించాలని పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌కు తెలిపారు. ములుగు మండలంతో పాటు గ్రామాల్లో సిఎం కప్ పోటీలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించి విజయవంతం చేయా లని ఎంపిడిఓకు తెలిపారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికా రులు కలెక్టర్‌కు ఐఓసిల నిర్మాణ పనులకు సంబంధించి మ్యాప్ చూపించగా కలెక్టర్ పరిశీలించి మండలాల్లో పెద్ద కార్యాలయాలు నిర్మాణం చేస్తున్నందున ప్రజల తాకిడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని సూచిం చారు. అలాగే ఇంజినీరింగ్ అధికారులు తరచూ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్లు ఎక్కువ మొత్తంలో కార్మికులను పెట్టుకొని నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, పంచా యతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, డీఈ ప్రభాకర్, ఆయా మండ లాల ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు అధికారులకు సూచన**

**సంగారెడ్డి బ్యూరో, మే 15, ప్రభాతవార్త:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సత్వర పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా అద నపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను వెంట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జా ప్యం చేయకుండా, ఎప్పటికప్పుడు వెంట వెంటనే అర్జీదా రుల విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, పిం ఛన్లు, రుణం మంజూరి, ఉద్యోగ కల్పన, ధరణి తదితర సమస్యలపై పలువురు అర్జీదారులు విజ్ఞప్తులను కలెక్టర్‌కు అందజేశారు. ప్రజావాణిలో మొత్తం 42 దరఖాస్తులు రాగా అం దులో 12 రెవెన్యూ శాఖకు సంబంధించినవని, 30 ఇతర శాఖలకు సంబంధించినవని తెలిపారు. ఈ సందర్భం గా హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామానికి చెం దిన దివ్యాంగుడైన పోచయ్యకు ఇంటి స్థలం పట్టా సర్టిఫికే ట్‌ను కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా రుద్రారం గ్రామానికి చెందిన పోచయ్య పిల్లలు దివ్యాగులైన కుమారుడు సాయి ప్రసాద్, కూతురు చైతన్యలకు సంబంధించిన సదరం సర్టిఫికెట్లను పోచయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికా రులు, రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.



వికలాంగుడికి ఇంటి స్థలం పట్టా సర్టిఫికేట్‌ను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**మెదక్ అర్బన్‌లో..**

**మెదక్ అర్బన్, మే15 ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయా లని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 68 వినతు లను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణి, భూ సమ స్యలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించి 38 విన తులు రాగా, వివిధ శాఖలకు సంబంధించి మరో 30 వినతు లు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే దరఖాస్తులపై అధికారులు ఎక్కువ దృష్టి కేం ద్రీకరించి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కారమయ్యేలా సంబంధిత అధికా రులు పర్యవేక్షణ చేయాలని, అప్పుడే ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం అధికారులతో వివిధ కార్యక్రమాలను సమీక్షిస్తూ గ్రామ పంచాయతీలకు సంబం ధించి బిల్లులు క్లియర్ అయినందున మిగతా పనులు వేగి రం చేయాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం క్రింద అన్ని పనులు మొ దలు పెట్టేలా సర్పంచులు, స్కూల్ మేనేజిమెంట్ కమిటీ లను ప్రోత్సహించాలని అన్నారు. వైకుంఠ ధామాలలో చేతి పంపుల ఏర్పాటు, మోటార్ల బిగింపు, విద్యుత్ సౌకర్యం కల్పించి అన్ని వినియోగంలోకి తెచ్చేలా జిల్లా పంచాయితీ, విద్యుత్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదేవిధంగా మిగిలిపోయిన తెలంగాణ క్రీడా ప్రాంగ ణాలను సత్వరమే ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. మం డలాలలో ఏర్పాటు చేస్తున్న సమావేశాల్లో వివిధ పనుల పురోగతిని సమీక్షిస్తూ పనులు పరుగులు పెట్టించాలని అన్నారు. ప్రతి మండల ప్రత్యేకాధికారి వారంలో కనీసం రెండు కంటి వెలుగు శిబిరాలను, మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి మెరుగ్గా శిబిరాలు నిర్వహిం చేలా పర్యవేక్షించాలన్నారు. సోమవారం నుండి బుధవారం వరకు మండల స్థాయిలో నిర్వహించి సీఎం కప్-2023 విజయవంతానికి కృషి చేయాలన్నారు. ధాన్యం కనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వానాకాలంలో రైతులకు ఎరు వుల కొరత రాకుండా రేక్ పాయింట్ ద్వారా ఎరువుల రవా ణా, గోదాముల్లో భద్రపరుచుటపై పర్యవేక్షణ చేయాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. రైతులు ఎఫ్ఏక్యూ నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రా లకు తెచ్చేలా వ్యవసాయ విస్తరణాధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు వెంకటశైలేష్, శ్రీనివాస్, జయరాజ్, విజయ శేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, జెంలా నాయక్, రవిప్రసాద్, రాధా కిషన్, కమలాకర్, సాయిబాబా, శంకర్, రజిని, విజయ లక్ష్మీ, ఆశాకుమారి, బ్రహ్మాజీ, కరుణ, ఇందిర, డా. నవీన్, కలెక్టరేట్ ఏవో యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట జిల్లా కేంద్రంలో..**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండ వెంటనే పరి ష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్, శ్రీని వాస్‌రెడ్డిలు అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం వారు మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి బాధితులు తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి నేరుగా ఎంతో ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని తెలిపారు. ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. దరఖాస్తు దారుల నుంచి తీసుకున్న దరఖాస్తులను పరిష్కరించి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్ర మంలో డిఆర్వో లక్ష్మీకిరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

## ట్యాబ్ ఎంట్రీలో జాప్యం చేయొద్దు

**- కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్**

**సంగారెడ్డి బ్యూరో, మే 15, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయడంతో పాటు ఏ రోజుకా రోజు ధాన్యం రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచిం చారు. సోమవారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొను గోళ్లకు సంబంధించి ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. లోడ్ చేసిన ధాన్యమును రైస్ మిల్లులకు పంపుతున్న లారీతో పాటు కొనుగోలు కేంద్ర ఇంచార్జీ ఫోటో దిగి అప్లోడ్ చేయాలని, ట్రక్ షీట్ రాయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఉండాలని, కనీసం 20 మంది హమాలీలు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెద్ద కొనుగోలు కేంద్రం అయినట్లైతే 40 మంది హమాలీలు ఉండాలని తెలిపారు. అవస రమైనన్ని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు.

ఎండాకాలమైనప్పటికీ వర్షాకాలం లాగా అకాల వర్షాలు కురుస్తున్నందున వాతావరణ హెచ్చరికల మేరకు ఎప్పటికప్పుడు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా, రైతులను అప్రమత్తం చేయాలని వ్యవ సాయ శాఖ అధికారులకు సూచించారు. కొత్తగా వచ్చిన టార్పాలిన్లను అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయాలని మార్కెటింగ్ అధికారికి ఆదేశించారు. రైతుల ధాన్యం సజావుగా రైస్ మిల్లుకు చేరే వరకు ఆయా కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, కోపరేటివ్ సెక్రెటరీలు, సంబం ధిత అధికారులందరు స్పష్టం చేశారు. ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిఆర్ డిఓ శ్రీనివాస్‌రావు, డిఎస్ఓ వనజాత, సివిల్ సప్లై డిఎం సుగుణ భాయ్, జిల్లా వ్యవసా యశాఖ, జిల్లా మార్కె టింగ్ అధికారి, డిసిఓ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**జహీరాబాద్, మే 15, ప్రభాతవార్త:**
రెగ్యూలరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని గత పక్షం రోజులుగా సమ్మె చేసిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెను విరమిస్తూ సోమవారం విధుల్లో చేరిపోయారు. జహీ రాబాద్ మండలంతో పాటు నియోజకవర్గంలోని మొగుడంపల్లి, కోహీర్ మండలాల్లో సమ్మెలో ఉన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. జహీరా బాద్ మండలంలో 16 మంది జూనియర్ పంచాయితీ కార్య దర్శులకు గాను సోమవారం వరకు 15 మంది కార్యదర్శులు విధుల్లో చేరినట్లు ఎంపిడిఓ సుమతి పేర్కొన్నారు. మంగళవారం మరో పంచాయితీ కార్యదర్శి విధుల్లో చేరనున్నట్లును మతి పేర్కొన్నారు. విధుల్లో చేరితనేనే డిమాండ్లను నెరవేర్చేందుకు కృషి చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రాష్ట్ర కమిటి సూచ నల మేరకు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరారు.

## కేతికి ఆలయంలో కర్ణాటక హైకోర్టు జడ్జి పూజలు

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు**

**ఝరాసంగం, మే 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి సంజీవ్‌కుమార్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి సంజీవ్‌కుమార్‌నే ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా గర్భగుడిలో పార్వతీ దేవితో కొలువున్న కేతకి సంగమేశ్వరుడికి అభిషేకం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జడ్జికి ఆశీర్వచనలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో జడ్జీ సంజీవ్ కుమార్‌ను ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, కమిటి బాధ్యులు ఎంపి నాగన్న, లక్ష్మయ్య, ఆలయ అర్చకులు శివప్రసాద్‌స్వామి, వీర్ సంగయ్యస్వామి, సంతోష్‌కువ వార్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్‌లు శాలువాతో సత్కరించారు.

## కేతకి ఆలయంలో కర్ణాటక ఎమ్మెల్యే పూజలు

**ఝరాసంగం, మే 15, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా భక్తులచే నిత్య పూజలందుకుంటున్న మండల కేంద్రమైన ఝరాసంగంలో కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి కర్ణాటకలోని హుమ్నాబాద్ శాసన సభ్యులు సిద్దలింగప్ప పాటిల్ కుటుంబ సభ్యులతో చేరుకుని సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల ముగిసిన శాసన సభ ఎన్నికల్లో సిద్దిలింగప్ప పాటిల్ శాసన సభ్యులుగా ఎన్నిక య్యారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన సిద్దిలింగప్ప పాటిల్ కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకుని అమృతగుండంలో పాద ప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చ కులు వేద మంత్రాలు వల్లిస్తుండగా స్వామి వారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులక ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో ఝరాసంగం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రవన్, సంగమేష్, శేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



కేతకి ఆలయంలో పూజలు చేస్తున్న కర్ణాటక హుమ్నాబాద్ ఎమ్మెల్యే

## జన్ ఆరోగ్య సమితీలను ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, మే 15, ప్రభాతవార్త:**
జిల్లాలోని అన్ని సబ్ హెల్త్ సెంటర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల స్థాయిలో జన్ ఆరోగ్య సమితీ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభి వృద్ధి, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో జన్ ఆరో గ్య సమితీల ఏర్పాటు, నిబంధనలు, తదితర అంశాలపై సం బంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారంలోగా అన్ని సబ్ హెల్త్ సెం టర్లు, పిహెచ్‌సిలు, యూపిహెచ్‌సిలలో జన్ ఆరోగ్య సమితిల ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని 173 సబ్ సెంటర్లు, 26 పిహెచ్‌సిలు, 4 యూపీహెచ్‌సిలలో జన్ ఆరోగ్య సమితీలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా జన్ ఆరోగ్య సమితి పాత్ర, బాధ్యతలకు సంబంధిం చిన చార్టును ఆయా ఆరోగ్య కేంద్రాలలో అందరికీ కనిపించేలా ప్రదర్శించాలన్నారు. జన్ ఆరోగ్య సమితి ప్రతి నెల మూడవ శనివారం సమావేశం నిర్వహించాలన్నారు. ఆ దిశగా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయ త్రీదేవి, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఈఈ పాషా, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ శశాంక్, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ ప్రోగ్రామ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శరత్



చిన్నశంకరం పేటలో వాలీబాల్ ఆటను ప్రారంభిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి తదితరులు

## ప్రారంభమైన సిఎం కప్ ఆటల పోటీలు

**చిన్నశంకరంపేట, మే 15, ప్రభాతవార్త:** ఆటలు ఆడటంవల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠాలలో సీఎం కప్–23 ఆటలను జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాదవితో కలిసి ప్రారంభించారు. మొదటి రోజు వాలీబాల్ ఆటను నిర్వహించగా మండల వ్యాప్తంగా 10గ్రామల టీంలు పోటీపడగా మొదటి విజేతగా సంగాయపల్లి, రెండవ విజేతగా చందంపేట గ్రామలు నిలిచాయని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. విజేతలుగా నిలిచిన జట్లను జిల్లా స్థాయికి పంపన్నునట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భారస పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, ఎంపీవో గిరిదర్‌రెడ్డి, ఎసైఐ పోచయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, నాయకులు గోపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గోన్నారు.

## క్రీడలకు ప్రభుత్వం చేయూత : ఎంపిపి



మాట్లాడుతున్న ఎంపీపీ అధ్యక్షులు అనిల్ కుమార్‌రెడ్డి

**అల్లాదుర్గం, మే15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మండలస్థాయి సీఎం కప్ క్రీడాపోటీల నిర్వహణతో క్రీడలకు చేయూతనిస్తుందని ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం సీఎంకప్ క్రీడా పోటీలను అల్లాదుర్గంలో ప్రభుత్వ క్రీడా ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కల గడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ క్రీడాపోటీలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. మండల స్థాయి పోటీలు ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు ప్రభుత్వపరంగా నగదు బహుమానం అందించడం జరుగుతుందన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్ మాట్లాడుతూ మండల స్థాయిలో వాలీబాల్ క్రీడలో మందాపూర్‌తో తలపడి విజయం సాధించిన గడిపెద్దాపూర్ క్రీడా కారులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్, మండల స్వంచుల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్, ఎంపీవో సయ్యద్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, పీఈటీలు దేవానంద్, హరీష్, స్వరూప రాణి, సత్యనారాయణ, మండల నోడల్ అధికారి ధనుంజయ, సెక్రటరీలు సత్యనారాయణ, అనిత, క్రీడాకారులు పాల్గోన్నారు.

## నైపుణ్యతను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు : ఎంపిపి



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి మంజుల, జడ్‌పిటిసి మేఘమాల

**కొల్చారం, మే 15 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత యువకుల్లో నైపుణ్యతను వెలికితీసేందుకే సిఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు కోరబోయిన మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాలసంతోష్‌కుమార్ అన్నారు. సోమవారం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీలను సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులను గత ప్రభుత్వాలు ఏనాడు పట్టించు కోని ప్రోత్సహించిన దాఖలాలు లేవని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామీణ ప్రాంత యువతను అన్నిరంగాల్లో ముందుకు తీసుకొస్తూ క్రీడా పోటీలను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంఇవో నీలకంఠం, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల స్వంచులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు పాల్గోన్నారు.

## నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-పిసిసి సభ్యుడు మామిళ్ల ఆంజనేయులు



మాట్లాడుతున్న మామిళ్ల ఆంజనేయులు

**మెదక్ మున్సిపాలిటీ, మే 15 ప్రభాతవార్త:** ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రామాయంపేట రెవెన్యూ డివిజన్ కోసం నిర్వహించే భారీ నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, విద్యార్థులు, మేధావులు, వ్యాపారస్తులు, కళాకారులు, అన్నిరంగాలవారు పెద్దఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని పీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు కోరారు. ఈ సోమవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులుగౌడ్, కౌన్సిలర్ రాజలింగం తదితరులు పాల్గోన్నారు.

## మదేల్లేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి : రోహిత్

**రామాయంపేట, మే 15, ప్రభాతవార్త :** శ్రీమదేల్లేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎస్ఎస్‌వో చైర్మన్ మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం రామాయంపేటలోని మల్లెచెరువు ప్రాంతంలో కొన సాగుతున్న శ్రీమదేల్లేశ్వరస్వామి వార్షికోత్సవాలకు ఆయన హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈరోజు జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందుకు రోహిత్ రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్‌వో రామాయంపేట మండల అధ్యక్షులు వగ్గు శ్రీకాంత్‌సాగర్, దామరచెరువు సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, ఎంపీటీసీ శేఖర్, నియోజకవర్గ బాధ్యులు పరశురాంగౌడ్, శ్రీకాంత్‌సాగర్ చింటూ, కుంట విశ్వనాథ్, భరత్, సత్యం, శ్రావణకుమార్, పెట్టేరి నాగరాజు, శ్యామ్‌రాజు, రాజు, సంగమేశ్వర్, శ్రీను సాగర్, చింటూచారి, మరియు భక్తులు, మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనేజేషన్ సభ్యులు పాల్గోన్నారు.



మదేల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న రోహిత్

# క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**శివ్వంపేట, మే 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి విజ్ఞప్తిచేశారు. సోమవారం శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడోత్సవాలను వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి క్రీడోత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షత వహిస్తున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువతలో నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే ప్రభుత్వం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా క్రీడలను నిర్వహించాలన్నారు. క్రీడాకారులు కూడా చక్కని ప్రతిభను కనబరిచి మండలానికి గుర్తింపు తేవాలని, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దగ్గరుండి క్రీడోత్సవాలకు సహకరించాలని



గోమారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, తహశీల్దార్ శ్రీనివాసచారి, ఎంపీడీవో నవీన్‌కుమార్, మండలవిద్యాధికారి బుచ్చానాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచి లావణ్య మాధవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, దశరథ, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచి కామునఇ శ్రీనివాస్, నాయకులు లాయక్, సిల్వేరి వీరేశం, మర్రి మహేందర్‌రెడ్డి, వాకిటి హనుమంతరెడ్డి, వాకిటి వీరారెడ్డి, గుండా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'సిఎం కప్'

ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**నర్సాపూర్, మే 15, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కప్ టోర్నమెంట్ క్రీడాపోటీలను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో మండల స్థాయి 2023 సిఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం కప్ క్రీడలు 15 నుండి 17వ తేదీవరకు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జడ్‌పి టీసి బాబ్యానాయక్, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పిఏ సిఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఎంఈఓ బుచ్యానాయక్, ఎంపిడిఓ మార్టిన్‌లూథర్, బిఆర్ఎస్ మండల అధ్య క్షుడు బోగ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి

చంద్రశేఖర్, పట్టణఅధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, నాయకులు కుమ్మరి నాగేశ్, కృపాచారి, ఆంజనేయులుగౌడ్, సర్పంచ్‌లు గుండె శివకుమార్, శ్రీరాములు, సేనాధిపతి, ఉప్పల అశోక్, దండు శ్రీశైలం, సామ్యా నాయక్, సత్యంగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, జ్ఞానేశ్వర్, సూరారం నర్సింలు, హుస్సెన్ పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంపిపి, జెడ్‌పిటిసి

**వర్గల్, మే 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నవోదయ విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో సోమవారం సిఎం కప్ క్రీడలను ఎంపిపి లతా రమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్‌లు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, అవుసులోనిపల్లి సర్పంచ్ గుర్రాల కరుణాకర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షుడు మురళిగౌడ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**కోట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త :**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. సోమ వారం నాడు తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి గారి చేతుల మీదుగా కోట్‌పల్లి మండలానికి చెందిన సంజుకు మార్ కు రూ,24000,మరియు లింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌లకు రూ,100000,రూపాయల చెక్కుల ౦ తాండూర్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింద న్నారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ. పేద ప్రజలు అనారోగ్యం కారణంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన డబ్బుల ౦ తిరిగి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇచ్చి వారికి ఆర్థికంగా చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు, తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, లింగంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు అనంతరెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్టు సాయం

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ఆర్థికసా యం చేశారు. చౌదరిగూడకు చెందిన దోటి నరసమ్మ, వెంకటా ద్రిటౌన్‌షిప్‌పేజ్–1కు చెందిన అప్పారావులు మృతిచెందగా మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5,000లు చొప్పున పదివేల రుపాయలను ఇరువురి కుటుంబాలను పరామర్శించి అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాము లుగౌడ్, గ్రామబీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి ట్రస్టు ప్రతిని ధి వేణుగోవిందుదు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో శేఖర్‌గౌడ్

**యాచారం, మే 15 ప్రభాతవార్త**

యాచారం మండల పరిధిలోని గునగల్ గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో బడుగు బలహీనవర్గాల నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహా య సహకారాలు అందజేస్తానన్నారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్ర మంలో వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ వైస్‌ఎంపిపి రామ కృష్ణ యాదవ్,మాజీ డైరెక్టర్ లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

**వర్గల్, మే 15 (ప్రభాతవార్త):** రేషన్ డీలర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం వర్గల్ మండల అధ్యక్షుడు నర్సింలు కోరారు. సోమవారం వర్గల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్‌కు సమ్మెనోటీసును అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల క్రితం సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు గౌరవ వేతనం ప్రకటించాలని, అలాగే రేషన్ డీలర్లు ఎదుర్కుంటున్న సమస్యలను జూన్ 5వ తేదీలోపు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జూన్ 5 నుండి సమ్మె బాట పట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి పరామర్శ

**ఆమనగల్లు, మే15, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడు వస్పుల జంగయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఠాకూర్ బాలాజీసింగ్ సోమవారం జంగయ్యను ఆమనగల్లులోని ఆయన నివాసంలో పరామర్శించారు. బాధితున్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. జంగయ్య త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూసలి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :** పెద్దతుప్పర గ్రామంలో నూతనం గా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్‌తోపాటు ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్, వైస్ ఎంపిపి నీలం మోహన్‌నాయక్ హాజరయ్యారు. ప్రజల అవసరాలు తీర్చడానికి గ్రామపంచాయతీ కార్యాలయాల అవసరం ఎంతో ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు.ప్రజలకు ఇచ్చిన అవసరం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది గ్రామపంచాయతీ కార్యాలయం అక్కడ ఉండే సర్పంచ్ ,పం చాయతీ సభ్యులు కార్యదర్శికి కావలసిన కనీస వసతులతో కార్యాల యాన్ని నిర్మించాలని సూచించారు.సర్పంచ్ చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ...ఎన్ఆర్ఐజి నిధుల ద్వారా నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. పంచాయతీ సమావేశాలు గ్రామసభలు ఇతర కార్యక్రమాలను నిర్వహించ దానికి అనువైన సౌకర్యాలతో నూతన భవనాన్ని రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**తాండూరు, మే 15, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో షెడ్లను కూల్చేసి స్క్రాప్‌ను అమ్ముకున్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిఈ, కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని రైతు బజా ర్‌లో రూ.7.50కోట్లతో నూతనంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మి స్తున్నారు. ఈ నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చేపట్టాల్సి ఉండగా ఆ పనులను మున్సిపాల్టీకి అప్పగించారు. మున్సిపల్ పర్యవేక్షణలో పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో టెండర్లను పూర్తి చేశా రు. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ నిర్మాణ స్థలంలో ఉన్న గోదాంలను కూల్చివేశారు.

# కొల్చారంలో మహాకవి మల్లినాథసూరి జన్మించడం అదృష్టం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, మే 15 ప్రభాతవార్త:**

ఎన్నోఏళ్ల కల సాకారం కాబోతుందని, అందుకు ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం కొల్చారంలో మహాకవి మల్లినాథ సూరి సంస్కృత విశ్వవిద్యాలయం భవన నిర్మాణానికి అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం జైన దేవాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహాకవి మల్లినాథ సూరి కొల్చారం గ్రామంలో జన్మించడం అదృష్టంగా భావించాలన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మస్థలమైన కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం నిర్మించాలని భావించినట్లు తెలిపారు. ఇందుకోసం గ్రామశివారులోగల మెదక్–నర్సాపూర్ ప్రధాన రహదారిని ఆనుకొని బార్ నంబర్ సమీపంలోని ప్రభుత్వ భూమిని, అలాగే పోలీస్ స్టేషన్ సమీపంలోగల ప్రభుత్వ భూమిని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఆర్ఐ ప్రభాకర్, సర్వేయర్ మొగులయ్యతో కలిసి రెండు చోట్ల అసైన్డ్ భూములను పరిశీలించారు. అనంతరం క్షేత్రస్థాయి నుండి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ రాజర్షిషా,



సంస్కృత విశ్వ విద్యాలయం కోసం స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మెదక్ ఆర్డీవో సాయిరాంలతో ఫోన్‌లో మాట్లాడి అనుకూలమైన స్థలాన్ని త్వరలో ఎంపిక చేయాలని సూచించారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు వైభవ సభలు నిర్వహించి వేద పాఠశాలను నిర్మిస్తామని హామీలు ఇచ్చి మర్చిపోవడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో భాగంగా సిఎం కేసీఆర్ సారథ్యంలో ఏళ్ల నాటి కళ సాకారం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్యన్ గొర్రె వెంకటప్రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, ఎంపీపీ మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, గ్రామ సర్పంచి కరెంటు ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, మండల యూత్ అధ్యక్షులు సంతోష్‌రావు, బీఆర్ఎస్ నాయకులు రవితేజారెడ్డి, కారోబార్ వడ్ల ప్రభాకర్, ఉప సర్పంచి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయండి

**టేక్మాల్, మే 15 ప్రభాతవార్త:** ఈనెల 18న నిర్వహించే టేక్మాల్ మండల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, మండల ప్రధాన కారదర్శి తలారి అవినాష్‌కుమార్‌లు పిలుపిచ్చారు. టేక్మాల్ మండల ఆత్మీయ సమ్మేళన సభ ముస్లాపూర్ ఫంక్షన్‌హాల్ నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆదేశాలమేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనపర్యటించి నాయకులతో, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు ప్రభుత్వం అమలు పర్చిన పథకాల గూరించి వివరించి వారికి దిశనిర్దేశం చేశామన్నారు. ప్రతి ఒక్కరు సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**చిన్నశంకరంపేట, మే 15, ప్రభాతవార్త:** మండలం పరిధిలోని భాగిర్తిపల్లి గ్రామానికి చెందిన యేసుకాడి ఎల్లవ్వకు సోమవారం గ్రామ సర్పంచ్ సూళ్ల దయానంద్ రూ.36వేల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందించారు. సిఎం సహనిధి నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాధవి, భారస పార్టీ మండలఅధ్యక్షుడు పట్లోరి రాజుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, సత్యనారాయణ గౌడ్, దుర్గయ్య, బాలమల్లు, సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మే 15 ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డ వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి సోమవారం పుస్తె మెట్టెలు అందజేశారు. కొల్చారం గ్రామానికి చెందిన చెందిన గడ్డం పూలమ్మ, దుర్గయ్య దంపతుల కుమార్తె కర్తీన వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పల్వాంచ రాజేందర్‌గౌడ్, కొల్చారం బూత్ అధ్యక్షులు సంతోష్, మండల నాయకులు రాజుగారి కృష్ణ, ఎర్రోళ్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**శివ్వంపేట, మే 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొంతి గ్రామ శివారులోగల జీవన్ దివ్యగార్డెన్స్‌లో సోమవారం ఏదుల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచి కొమురవెల్లి సునందరెడ్డి కుమారుని వివాహం ఘనంగా జరిగింది. వివాహ వేడుకలకు హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి తదితరులు హాజరైన నూతన వధూవరులు రాజిరెడ్డి, శ్రావణిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న వారిలో మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, తూప్రాన్ సీఐ శ్రీధర్, మాజీ సర్పంచి కల్లూరి వెంకటేష్, ఎంపీటీసీ నువ్వుల దశరథ, నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ పైనం సందీప్, సర్పచి బాలమణి నరేందర్ తదితరులు ఉన్నారు.

## పేద వధువు వివాహానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

**శివ్వంపేట, మే 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం పర్యటించిన శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన సయ్యద్ మహమ్మద్ కూతురు హజర్ బేగం వివాహం నిమిత్తం సంఘ సేవకులు మహేష్‌గుప్త రూ. 5 వేల అందజేశారు. చిన్నగొట్టిముక్కుల సామ్య తండాకు చెందిన ఈశ్వర్ నాయక్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త వారి కుటుంబానికి రూ. 5 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. తుక్యా తండాకు చెందిన కోలా ధరమ్‌సింగ్, రాజమ్మ దంపతుల కూతురు వివాహానికి మహేష్‌గుప్త 10 వేల రూపాయల సహాయం తన వంతుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగరావు, వంజరి కొండల్, షేక్‌అలీ, మోహన్ నాయక్, రవి నాయక్, త్రినేష్‌గౌడ్, ఖదీర్, బాలేష్, కిషన్, గోపాల్, యాదగిరి, సలీమ్, గౌస్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎంపిపి

**పెద్దశంకరంపేట, మే 15 ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పెద్దశంకరంపేట మండలం మాడ్చెట్‌పల్లి గ్రామానికి చెందిన తలారి రాములు ఏసీడీఎస్ (దివ్యాంగుల సంక్షేమ శాఖ) నుండి 100 శాతం సబ్సిడీతో మంజూరైన రూ.50 వేల చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా, సర్పంచి రమ్య అశోక్ పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధికోసమే క్రీడా పోటీలు

బిజెపి నాయకులు, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్



మాట్లాడుతున్న మురళీయాదవ్

**నర్సాపూర్, మే 15, ప్రభాతవార్త:** రాజకీయ లబ్ధికోసమే క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని బిజెపి నేత, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సిఎం కప్ టోర్నమెంట్ క్రీడా పోటీలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో ఇండోర్ స్టేడియం, ఔట్‌డోర్ స్టేడియంలను నిర్మిస్తామని అప్పట్లో మంత్రిగా ఉన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీలు ఇచ్చినా ఇప్పటివరకు ఎటువంటి స్టేడియం నిర్మాణం కాలేదన్నారు. క్రీడలపట్ల వారికి అభిమానం ఉంటే నర్సాపూర్‌లో ఇప్పటికే స్టేడియం నిర్మించి ఉండాల్సిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున యువతను మచ్చిక చేసుకొని రాజకీయ లబ్ధిపొందడానికి ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తో పాటు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలను

## విమర్శించే స్థాయి మురళీయాదవ్‌కు లేదు

**నర్సాపూర్, మే 15, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలను విమర్శించే స్థాయి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌కు లేదని ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా కౌన్సిలర్లకు ఇష్టంలేకపోయినా ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలు కలుగ జేసుకొని ఒప్పించి మురళీయాదవ్‌ను చైర్మన్ గా చేశారని గుర్తుచేశారు. ఇప్పటివరకు మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారంటే ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని,మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిలు పెట్టిన భిక్షేనని చెప్పారు. అలాంటి వారిని మురళీయాదవ్ స్థాయిని మరిచి విమర్శించడం సరికాదన్నారు. మురళీయాదవ్ బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో ఇండోర్ స్టేడియం, అవుట్‌డోర్ స్టేడియాల నిర్మాణాల విషయం గుర్తుకు రాలేదా అని వారు ప్రశ్నించారు. ఇకముందు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని,మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లను విమర్శిస్తే ఖబడ్దార్ మురళీయాదవ్ అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు


మంత్రి దయకర్‌రావుకి వినతిపత్రాన్ని అందిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

## దుబ్బాక నియోజకవర్గానికి సిసిరోడ్లను మంజూరు చేయాలి

**దుబ్బాక, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి ఎర్రవెల్లి దయాకర్‌రావుని హైదారబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి దుబ్బాక నియోజకవర్గానికి సీసీ రోడ్లను మంజూరు చేయాలని కోరారు. దీనికి మంత్రి దయకర్‌రావు సానుకూలంగా స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎంపి ప్రభాకర్‌రెడ్డి పనిచేస్తున్నారు.

## దుబ్బాకలో సిఎం కప్ క్రీడలు ప్రారంభం


క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

**దుబ్బాక, మే 15, ప్రభాతవార్త:** పట్టణంలోని బిపిఇడ్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సిఎం కప్ ఆటల పోటీలను సోమవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎంపిపి కొత్త పుష్పలత, జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, కౌన్సిలర్ దేవుని లలితతో కలసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసికంగా ధృడంగా ఉండేందుకు దోహదపడు తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర శర్మ, మండల విద్యాధికారి ప్రభుదాస్, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి


తహసీల్దార్ వీరేశంకు వినతిపత్రాన్ని అందజేస్తున్న రేషన్ డీలర్లు

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), మే 15, ప్రభాతవార్త:** 8 సంవత్సరాల క్రితం సిఎం కెసిఆర్ రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం ప్రకటిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు నెరవేరలేదని, రేషన్‌డీలర్ల సంఘం అక్బర్‌పేట భూంపల్లి అధ్యక్షుడు ఆరుట్ల నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర చౌక ధరల దుకాణాల జేఏసీ నిర్ణయం మేరకు అక్బర్‌పేట భూంపల్లి తహసీల్దార్ విరేశంకి సంఘం మండల అధ్యక్షుడు ఆరుట్ల నారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు కలసి ముందస్తు ధర్నా వినతి పత్రాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలను పరిష్క రించకపోతే పెద్ద ఎత్తున ధర్న నిర్వహిస్తామన్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వ రేషన్ బియ్యం అందించడంతోపాటు అనేక సేవా కార్య క్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం పాలకవర్గం స్వామి, కుమార్, రాజయ్య, నర్సింలు, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించాలి


తహసీల్దార్‌కు విజ్ఞాపనపత్రం అందజేస్తున్న రేషన్‌డీలర్లల

**హుస్నాబాద్ రూరల్, మే 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు సోమవారం హుస్నాబాద్‌లోని డీలర్లతో సమావేశమై తహసీల్దార్ కార్యాలయంలో విజ్ఞాపనపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంగారపు చేతన్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలన్నారు. రేషన్ డీలర్ల సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వేడుకున్నారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించని పక్షంలో జూన్ 2వ తేదీ అనంతరం సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సయ్యద్‌సలీం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మాటూరి గోపాల్, రాష్ట్ర కోశాధికారి తాడూరి లక్ష్మణ్, డీలర్ ఏ.రాములు, పచ్చిమట్ల శివ, పేరాల లక్ష్మి, కళ, భానుప్రసాద్, కొండబత్తిని కిరణ్‌కుమార్, రూప పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

మండల పరిధిలో సైతం రేషన్‌డీలర్ల సంఘం సభ్యులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పి రమేష్, గడ్డం మల్లిఖార్జున్‌గౌడ్ తదితరులున్నారు.

## వచ్చే నెల నుంచి సమ్మెకు వెళతాం

### తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేత


తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న రేషన్ డీలర్లు

**ఐరవెల్లి, మే 15, ప్రభాతవార్త :** మండల రేషన్ డీలర్లు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సమ్మె వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అంద జేశారు. వచ్చేనెల 5 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలరు సమ్మెకు దిగనున్న నేపథ్యంలో సమ్మె నోటీసు ఇచ్చినట్లు రేషన్ డీలర్లు తెలిపారు. వచ్చే నెల నుంచి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మెకు వెళ్తున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం, మెడికల్ క్లెయిమ్, బీమా, హమాలి చార్జీల తొలగింపు, కరోనాలో చనిపోయిన వారికి క్రమబద్ధీకరణతో పాటు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా తదితర 20 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఇప్పటికే ప్రభుత్వానికి అందించడం జరిగిందని రేషన్ డీలర్లు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు బ్రాహ్మణులపల్లి చంద్రయ్య, పుడేం కృష్ణారెడ్డి, పొన్నం శ్రీలత, మేకల యాదగిరి, గుజ్జి ప్రేమలత సుభద్ర, దేశమంతా రెడ్డి, దశరథం, మంకాల సతీష్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తెలు, మెట్టెల పంపిణీ

**మర్కుక్, మే 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని భాగ్య వివాహానికి రాష్ట్ర సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ సోమవారం వైస్ ఎంపిపి బాల్‌రెడ్డితో కలిసి పుస్తెలు, మెట్టెలను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సురేష్, వార్డు సభ్యులు ఆంజనేయులు, రవి, యాదగిరి, నాయకులు సాయిలు, చిన్నికృష్ణ, పుట్ట రవి పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**చిన్నకోడూరు, మే 15, ప్రభాతవార్త :**

క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సిఎం కప్ టోర్నమెంట్‌ను ఆమె ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మూడురోజులపాటు క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో రాణించి మండల, జిల్లా స్థాయిలో మంచి పేరు తేవాలన్నారు. సిద్దిపేటను మంత్రి హరీష్‌రావు క్రీడ హబ్‌గా మారుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వనిత రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కామిని ఉమేష్‌చంద్ర, సొసైటీ చైర్మన్లు సదానందంగౌడ్, కనకరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపివో సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సిఎం కప్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**మర్కుక్‌లో...**

**మర్కుక్, మే 15 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలో సోమవారం సిఎం కప్‌ను ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహంతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, కాశిరెడ్డిపల్లి సర్పంచ్ స్వరూపమల్లేశం, కర్కపట్ల సర్పంచ్ నర్సింలు, ఎంపిఓ లింగం, ఈజీఎస్ ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

**కొమురవెల్లి, మే 15, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి ఎంతో పెద్ద పీట వేస్తుందని ఎంపిపి తలారి కీర్తనకిషన్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సిఎం కప్ ఆటల పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. సిఎం కప్ పేరుతో మండలంలో అటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, సర్పంచ్ స్వామిగౌడ్ పాల్గొన్నారు.


మర్కుక్‌లో సిఎం కప్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి


కొమురవెల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపిపి తదితరులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీ ఛైర్‌పర్సన్ రోజాశర్మ


కొనుగోలు కే ంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, మే 15, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధరను పొందాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్‌లో సోమవారం ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్రం వద్దు కొనమని తేగేసి చెప ్పడంతో సిఎం కెసిఆర్ రైతుల పక్షపాతిగా రైతు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేసి మద్దతు ధరను చెల్లిస్తున్నారని తెలిపారు. ధాన్యం అమ్మిన మూడు రోజుల్లో రైతుల ఖాతాలలో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు బొడిగే సదానందంగౌడ్, ములకల కనకరాజు, వైస్‌చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ చంద్రకళ రవిగౌడ్, ఎంపిటిసి దుర్గారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, బిఆర్ఎస్‌నాయకులు లింగం, మదుసూదన్‌రెడ్డి, చంద్రమౌళిగౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగమూర్తులకు అండగా సిఎం కెసిఆర్ : ఎంపి


ఎంపి ప్రభాకర్‌రెడ్డితో భూ నిర్వాసితులు

**తొగుట, మే 15, ప్రభాతవార్త :** త్యాగమూర్తులకు అండగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని.. భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.13లక్షల హామీని నిలబెట్టుకున్నారని భూ నిర్వాసితులు సోమవారం తెలిపారు. కరువు కటకాలతో బీటలు వారిన తెలంగాణలో గోదావరి జలాలు పారించి సిఎం కెసిఆర్ సస్యశ్యామలం చేస్తున్నారని తెలిపారు. గతంలో మంత్రి హరీష్‌రావు ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 2వ టిఎంసి కాలువలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.13 లక్షల అందిస్తూ ప్రభుత్వం హామీని నిలబెట్టుకుందని తెలిపారు. తుక్కాపూర్, ఘనపూర్ రైతులు హైదారాబాద్‌లోని భూ పరిపాలన ప్రధాన కమీషనర్ కార్యాలయంలో సంతకాలు చేశారు. భూ నిర్వాసితులను సొసైటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ కొమురయ్య, రైతుబంధు అధ్యక్షుడు కనకయ్య, ఎంపిటిసి శరత్, కుంబాల శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## సిద్దిపేట పట్టణానికి ప్రతి రోజు తాగునీటి సరఫరా

**సిద్దిపేట రూరల్, మే 15, ప్రభాతవార్త :** మల్లన్నసాగర్ రిజర్వాయర్ ద్వారా ఇకనుంచి సిద్దిపేట పట్టణానికి మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతిరోజు తాగునీటిని సరఫరాచేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సులు అన్నారు. పట్టణంలోని 3వ వార్డు రంగాధాంపల్లి కెసిఆర్ నగర్‌లో మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని అందించే కార్యక్రమంలో భాగంగా సోమవారం మంచి నీటి ట్రయల్ రన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులకు ఇక నుంచి ప్రతి నిత్యం తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా గొప్ప కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించుకోవడం జరుగుతుంద న్నారు. సిద్దిపేట పట్టణంతో పాటు విలీన గ్రామాలకు ఈ కార్యక్రమం ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వంగ రేణుకతిరుమల్‌రెడ్డి, కలకుంట మల్లికార్జున్, ఎఈలు అన్వేష్‌రెడ్డి, యాదగిరి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సతీష్ తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రులు లేని ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మే 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని జాలని భాగ్య వివాహానికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని భాగ్య వివాహానికి ఆర్థిక సహాయం చేయడం ఎంతో తృప్తిగా ఉందన్నారు. భాగ్య చిన్నాన్న జాలని యాదగిరి ద్వారా సమాచారం తెలుసుకున్న తాము వెంటనే స్పందించి సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ స్వామి, గ్రామ రైతుబంధు అధ్యక్షుడు జాలని బాల్‌నర్సయ్య, నాయకులు మేకల శ్రీనివాస్, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు

**మిరుదొడ్డి, మే 15, ప్రభాతవార్త :** ధాన్యం రోడ్లపై ఆరబోయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దని భూంపల్లి పోలీసులు సోమవారం కూడవెల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రోడ్లపై ధాన్యం కుప్పలుగా పోసి వాటిపై నల్లడి కవర్లు కప్పడంతో పాటు చుట్టూ బండరాళ్లు పెట్టడం వలన రాత్రి సమయంలో మోటార్ సైకిల్ పైవస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రైతులు ఒక్కసారి అలోచించి రోడ్లపై ధాన్యం అరబోయెద్దన్నారు. రోడ్లపై కాకుండా కల్లాల వద్దే అరబెట్టాలన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబెడితే చర్యలు తప్పవన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

**హుస్నాబాద్ రూరల్, మే 15, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి లకావత్ మానససుభాష్ అన్నారు. సోమవారం మండలంలోని తోటపల్లి గ్రామంలో కంటివెలుగు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ కంటి వెలుగు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ పోలవేని లతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**సిఎం టోర్నమెంట్ ప్రారంభించిన ఎంపిపి..**

రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న జిల్లా, మండల స్థాయి సీఎం కేసీఆర్ టోర్నమెంట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి బుధవారం వరకు నిర్వహించనున్న కబ్బడి, కోకో, వాలీబాల్, ఫుడ్‌బాల్ పోటీలను సోమవారం రోజున పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఎంపిపి లకావత్ మానససుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


ముంగాజిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**రాయపోల్, మే 15 ప్రభాతవార్త :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందలాని ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ముంగాజిపల్లి, బేగంపేట గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపొవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు రామెుల్ల స్వామి, మద్ద ప్రవీన్, ఎల్కల్ ఎంపీటీసీ పిట్ల చిన్న వెంకటయ్య, ఎంపీడీవో మునయ్య, ఆర్ఐ ప్రవీణ్, వార్డు మెంబర్లు, నాయకులు లచ్చయ్య, మంకిడి స్వామి, నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట, మే 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మడూరు గ్రామానికి చెందిన సర్సింహులు, పోచమ్మల కూతురు సంతోష వివాహం సోమవారం జరుగగా మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ మైనంపల్లి రోహిత్ పుసెలు, మెట్టెలు పంపించగా ఎంఎస్ఎస్‌వో సభ్యులు వారికి అందించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎస్‌వో సభ్యులు పరుశురాం, భరత్, రమేష్, సురేష్ గౌడ్, మహేష్‌రాజు, రమేష్, అక్బర్, అభిలాష్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

# సమాధులపై ప్రభుత్వ భవనాలు నిర్మించడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట రూరల్, మే 15, ప్రభాతవార్త :**

క్రైస్తవులకు చెందిన సమాధులపై ప్రభుత్వ భవనాలు నిర్మించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం .డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో సోమవారం క్రైస్తవులకు చెందిన సమాధుల స్థలాన్ని తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి త్రీటౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో సర్వే నంబర్ 143/5/2లోని ఒక ఎకరం 10 గుంటలు క్రైస్తవులు సమాధుల కోసం 11 ఏళ్ల క్రితం సిద్దిపేట క్రిస్టయన్ అసోసియేషన్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో వెటర్నరీ కళాశాల కోసం ప్రభుత్వ స్థలంతో పాటు సమాధులను తొలగించారని ఆరోపించారు. క్రైస్తవులు కొనుగోలు చేసిన స్థలంలోని సమాధులు తొలిగించడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముస్లిం, క్రైస్తవులు అంటనే పట్టించుకోవడం లేదన్నారు. క్రైస్తవుల సమాధుల స్థలాన్ని తిరిగి వారికి కేటాయించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. న్యాయం చేయకుంటే మంత్రి క్యాంపు కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు వేముల కుమార్, వైకుంఠం, రమేష్, వెంకట్, నాగరాజు, సత్యం, బిక్షపతి, సత్యనారాయణ, సల్మాన్యోగో, గాబ్రియేలు, జార్జి, శివ, మధు, గయాజుద్దీన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.


ఆందోళనకారులను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు


తహసీల్దార్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందిస్తున్న మైనార్టీలు

## కబ్జాదారుల నుంచి వక్ఫ్‌బోర్డు భూమిని కాపాడాలి

**దుబ్బాక, మే 15, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో ఉన్న వక్ఫ్‌బోర్డు భూమిని కబ్జాదారులను నుండి కాపాడి వక్ఫ్‌బోర్డుకి అప్పగించాలని దుబ్బాక మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఖాలీల్, మజీద్ కమిటీ సభ్యులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో దుబ్బాక తహశీల్దార్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఖాలీల్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మైనార్టీలకు సంక్షేమం కోసం భూమిని కేటాయించడం జరిగిందన్నారు. వక్ఫ్ బోర్డు క్రింద ఉన్న భూమి సర్వే సంఖ్య 1321, 1322లో ఉన్న భూమిలోకి అక్రమంగా ఇతరులు 24 సంవత్సరాలక్రితం చొరబడి గృహ నిర్మాణాలను చేసుకున్నారు. నాటి నుండి నేటి వరకు వక్ఫ్‌బోర్డు భూమి విముక్తి కోసం మైనార్టీలు కలసి పోరాతున్నప టికీ న్యాయం జరగడం లేదు. కొంతమేర గృహాలు నిర్మించుకోగా మిగతా భూమిని కొంత మంది ఆక్రమించుకునే ప్రయత్నం జరుగుతుందని, తప్పుడు దస్తావేజులు సృష్టించి వక్ఫ్‌బోర్డు భూమిని కబ్జా చేసుకోవాలని చూస్తున్నారు. కబ్జాకు గురైన వక్ఫ్‌బోర్డు భూమిని విముక్తి చేసి వక్ఫ్‌బోర్డుకు అందించాలని తహసీల్దార్‌కి మైనార్టీలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జామ మజీద్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎండి షాబీర్, ప్రధాన కార్యదర్శి ఎండి మూనీర్, కార్యదర్శి హజ్ బాబా, సభ్యులు ఎండి హుస్సెన్, నావాబ్, యూసెఫ్, గౌస్, ఫారూక్, తాజుద్దీన్, ఇక్బల్, ఫాదుల్, సద్దం, సబీర్, సలీం, సోహెల్, ఫజులిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మే 15, ప్రభాతవార్త :** గడిచిన 9 యేండ్ల కిందట సిఎం కెసిఆర్ రాష్ట్రంలో ఉన్న రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటీ వరకు అమలు చేయకపోవడం సరికాదని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఐక్యవేదిక పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగడానికి సిద్ధంగా ఉన్నామని రేషన్ డీలర్లు తెలిపారు.

### రేషన్‌డీలర్ల సమస్యలు పరిష్కరించకుంటే

## జూన్ 5వ తేదీ నుంచి సమ్మెబాట


మర్కుక్ తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న రేషన్ డీలర్లు

**మర్కుక్, మే 15 (ప్రభాతవార్త):** రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు మండలకేంద్రంలోని తహసీల్దార్ భాగ్యరేఖకు మండల రేషన్ డీలర్లు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు మొర్సు పద్మభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 5 నుండి సమ్మె చేపడతామని తెలిపారు. డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వడంతో పాటు 22 సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత తొమ్మిదేళ్ళ క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చినా నేటికి నెరవేర్చకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్లకు సంబంధించిన దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కవిత బాల్‌నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సంజీవులు, చంద్రకళ, నవీన్, శశి, గణేష్, వైకుంఠం, కృష్ణారెడ్డి, వెంకటేశం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేరీ లైఫ్..మేరా స్వచ్ఛ షహర్

### మెప్మా సంఘాల అధ్యక్షులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం

**హుస్నాబాద్, మే 15, ప్రభాతవార్త :** మన జీవితంతో పాటు మన పరిసరాల బాగుతో మన తోటివారు సైతం సహజంగా ఎలాంటి రుగ్మతలకు లోను కాకుండా స్వచ్ఛమైన జీవనాన్ని సాగించేలా మనం తోడ్పాటునివ్వాలని మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య మెప్మా ప్రతనిధి బృందానికి ఉద్బోధ చేశారు. ఈ మేరకు సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధ్యక్షులతో సమావేశమై పట్టణంలో పరిసరాల బాగు కోసం తీసుకోవాల్సిన చర్యలతో పాటు చేపేయాల్సిన బాధ్యతలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా పట్టణంలో ప్రతీ వార్డులో రెడ్యూస్ రీ యూజ్ రీసైకిల్ కి సంబంధించిన కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇందుకు ఆర్ఆర్ఆర్ కేంద్రాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్రాల వద్ద స్వయం సహాయక సంఘాలకు చెందిన పదిమంది ఉండాలని సూచించారు. ఈ నెల 20 నుండి జూన్ 5 వరకు ఈ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని పొడి చెత్తకు సంబంధించిన అన్ని రకాల ప్లాస్టిక్ వస్తువులు, వినియోగించిన దుస్తులు, షాంపూ కవర్ల నుండి పుస్తకం వరకు ఈ వస్తువులన్నీ ట్రిబుల్ ఆర్‌లకు తీసుకోవాలని ప్రతీ వార్డునందు లాబుక్ నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ రవికుమార్, మెప్మా సివో రాజు, ఆర్‌పిలు, ఓబిలు హాజరయ్యారు.


మెప్మా అధ్యక్షులతో సమావేశమైన కమిషనర్ రాజమల్లయ్య

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**హుస్నాబాద్, మే 15, ప్రభాతవార్త :** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన హుస్నాబాద్‌లో జరిగింది. పోలీసుల కథనం మేరకు... కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నెదునూరు గ్రామానికి చెందిన బొల్లంపల్లి శ్యాంసుందర్(35)కు సంవత్సరం క్రితం హుస్నాబాద్‌కు చెందిన శారదతో వివాహం జరిగింది. అయితే భార్యభర్తల మధ్య ఏర్పడ్డ మనస్పర్థ లతో ఏడు నెలల క్రితం శారద హుస్నాబాద్‌లోని పుట్టింటి వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భార్య చనిపోయిననాటి నుండి మనస్తాపానికి గురైన శ్యాంసుందర్ సోమవారం హుస్నాబాద్‌కు వచ్చి భార్య ఉరేసుకున్న చెట్టు వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

న్యాల్‌కల్, మే 15, ప్రభాతవార్త: మండలంలోని చినిగేపల్లి గ్రామంలో సోమవారం జరిగిన వివాహ వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వివాహ వేడులను పురష్కరించుకుని మండలానికి తొలి మారు హాజరైన మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మున్వార్ రవీందర్, కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, నాయకులు బోడ భాస్కర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవికుమార్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో సిఎం క్రీడలు ప్రారంభం

కంది, మే 15, ప్రభాతవార్త: మండలంలో ఈ నెల 16వ తారీఖున చీఫ్ మినిస్టర్ క్రీడా పోటీలను మండల కేంద్రమైన కందిలోని మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాల మైదానంలో ప్రారంభించనున్నట్లు ఎంపిడిఓ కోట్ల విశ్వప్రసాద్ పేర్కొన్నారు. ఉదయం 8.30 గంటలకు 15 సంవత్సరాల నుంచి 36 సంవత్సరల మధ్యలో గల యువతీ యువకులు క్రీడలోన పాల్గొనేందుకు అర్హులన్నారు. 100, 400 మీటర్ల పరుగు పందెం, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో పోటీలు నిర్వహిస్తామని, పోటీల్లో పురుషులతో పాటు స్త్రీలు పాలుపంచుకోవచ్చున్నారు. ఫుల్ బాల్ క్రీడల్లో పురుషుల మాత్రమే పోటీలో తలపడవచ్చున్నారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఆయా గ్రామాల క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎంపిడిఓ సూచించారు.

## ఎర్రబొగడలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం



సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ దృశ్యం

నాగల్‌గిద్ద, మే 15, ప్రభాతవార్త: మండలంలోని ఎర్రబొగడ గ్రామంలో ఉపాధి హామి 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. మండల బిఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నాయకులు విజయ్‌కుమార్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సువిలిబాయి, వార్డు సభ్యులు తుకారం, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ఓం ప్రకాశ్ దంపతులు

పాపన్నపేట, మే 15, ప్రభాతవార్త: మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని సోమవారం వేణు గోపాలాచారి ప్రత్యేక కార్యదర్శి ఓం ప్రకాశ్ అనిత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా కుంకుమార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వివాహ వార్షికోత్సవ కేక్‌ను ఓం ప్రకాశ్ దంపతులు కట్ చేయగా అర్చకులు, సన్నిహితులు, ఆలయ సిబ్బంది వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంగలి శ్రీనివాస్, లింగంపల్లి యాదగిరి, బీలకలంటి ప్రవీణ్, మంగలి బిక్షపతి, పిట్ల శ్రీనివాస్, అరిగే సత్యం, మంగలి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బాలికలు

మునిపల్లి, మే 15, ప్రభాతవార్త: ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్, కాలేజ్‌లో చదువుతున్న మొదటి, ద్వితీయ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మోడల్ కాలేజ్ సత్తా ఏంటో చూపించారని స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసీ విభాగంలో మండలంలోని మల్లిఖార్జునపల్లి గ్రామానికి చెందిన బండారి ఉమా (శైలు) 425 మార్కులు, బిపిసిలో పరంగారి తేజస్విని 409 మార్కులు, సీఈసీ విభాగంలో మనిషా 451 మార్కులు సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో చెన్నారెడ్డి నికిత 947, బైపిసి విభాగంలో బోయిని శృతి 957 మార్కులు, సీఈసీ విభాగంలో తలారి ఐశ్వర్య 818, ఎంబీసిలో గడీల అంజలి 800 లమార్కులతో పాలు ర్యాంకులు సాధించి కార్పోరేటర్ కళాశాలకు ధీటుగా ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## కరెంట్ అధికారులపై చర్యలు తీసుకోండి



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రంఅందిస్తున్న దృశ్యం

మునిపల్లి, మే 15, ప్రభాతవార్త: చిన్నచెల్మెడ గ్రామానికి చెందిన చిప్పె వీరన్న మండలంలోని బుదేరా చౌరస్తాలోగల సర్వే నెంబర్ 94,2,3లో 200 గజాల స్థలాన్ని 13 మార్చి 2016లో కొనుగోలు చేయడం జరిగిందని వీరన్న తెలిపారు. అయితే అప్పట్లో తన ప్లాట్‌పై కాకుండా వేరే వారి ప్లాట్లపై నుంచి కరెంట్ వైర్లు ఉండేవి కాని బుదేరా వైన్స్ వెనకాల కర్ధాస్ ప్రకాశ్ తండ్రిపాడు అనే వ్యక్తి సుమారు 2 ఎకరాల స్థలంలో ప్లాట్స్ చేయడంతో అక్కడ ఉన్న వైర్లను తమ ప్లాట్‌పై వేశారని అందుకు తన ప్లాట్ అమ్మేందుకు వీలు లేకుండా పోవడంతో తన కుటుంబ సభ్యులందరం తీవ్రంగా నష్టపోయామని అందుకు కరెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు.

## సంత్ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

రామచంద్రాపురం, మే 15, ప్రభాతవార్త: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఈ తరానికి ఆదర్శనీయులని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం గిరిజనులు, కాలనీ వాసులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసంగించారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతున్నారని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మసులుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, కార్పోరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, మున్సిపల్ కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, శ్రీశైలం యాదవ్, బాబ్జి, జ్యోతి, శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, బిఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, పాల్గొన్నారు.

### ఆర్ట్ ఆఫ్ డ్రేపింగ్ నిర్వహించిన మాస్టర్ క్లాస్

క్విన్‌ఆఫ్‌గా పేరొందిన కంకటాల అగ్రగామి ట్రెండ్‌లకు ప్రసిద్ధి చెందింది. ఇది ప్రఖ్యాత స్టైలిస్ట్ విన్నీ నారాయణ్‌తో కలిసి హైదరాబాద్‌లో జూబ్లీ రోడ్డు అవుట్‌లెట్‌లో ప్రత్యేకమైన మాస్టర్ క్లాస్‌ఆర్ట్ ఆఫ్ డ్రేపింగ్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా కంకటాల డైరెక్టర్ అనిరుధ్ కంకటాల మాట్లాడుతూ ఈ కార్యక్రమాల గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.



మండల స్థాయి సిఎం క్రీడలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం



హద్నూర్‌లో సిఎం క్రీడలను ప్రారంబిస్తున్న మండల ప్రత్యేక అధికారి దృశ్యం



సిఎం క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి దృశ్యం



జిల్లా కేంద్రంలో సిఎం క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధుల దృశ్యం

# గ్రామీణ క్రీడల ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట

జహీరాబాద్, మే 15, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మంకగా నిర్వహించతలపెట్టిన చీఫ్ మినిస్టర్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడలను ఎమ్మెల్యే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారుల సమక్షంలో జోతి వెలిగించి క్రీడాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి, న్యాల్‌కల్ జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, ఎంపిటిసి సభ్యులు హెగ్గెల్లి రాములు, నారాయణ, సర్పంచ్‌లు బంగారి సురేష్, మండల ప్రత్యేక అధికారి వసంత కుమారి, ఎంపిడిఓ పి సుమతి, ఎంపిఓ కె మహేష్, ఎంఈఓ బస్వరాజ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజ్‌కుమార్, సత్య నారాయణగౌడ్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, పిడిలు, పిఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### హద్నూర్‌లో..

న్యాల్‌కల్, మే 15, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనుకున్న చీఫ్ మినిస్టర్ క్రీడా పోటీలు మండలంలో హద్నూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేక అధికారి రాఘవరావు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులతో కలసి యువత కేరింతల మధ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ మండలంలోని క్రీడాకారులు (15-36) సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే క్రీడలు క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆటల్లో తలపడాలన్నారు. కార్యక్రమంలో హద్నూర్ గ్రామ సర్పంచ్ మాతంశెట్టి వీరమణి, ఉప సర్పంచ్ షబ్బీర్‌ఖాన్, ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, యస్ఐ వినయ్ కుమార్, ఎంపిఓ సురేష్‌కుమార్, ఎంఈఓ మారుతి రాథోడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పీటర్ రాజు, చంద్ర న్న, లక్ష్మి, బిఆర్‌ఎస్ మండల కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, నాగభూషణం, దయానంద్, రవికుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### మనూర్‌లో..

మనూర్, మే 15, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించదలచిన చీఫ్ మినిస్టర్ క్రీడా పోటీలు మండల కేంద్రమైన మనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి జయశ్రీ మాట్లాడుతూ యువత చదువుతో పాటు ఆటలు ఆడాలని, ఆటలతో ఆరోగ్యం నిలకడగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమం లో ఎంపిడిఓ షాజీలుద్దీన్, ఐకెపి ఏపియం వంశీకృష్ణ, పీఈటి సంగ్రామ్, ఏపిఓ షహీద్, బ్రహ్మానందరెడ్డి, విఠల్, అశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి పట్టణంలో..

సంగారెడ్డి టౌన్, మే 15, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సోమవారం చీఫ్ మినిస్టర్ మండల స్థాయ క్రీడా పోటీలను అధకారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారులు కేరంతలు కొడుతుండగా అధికారులు పోటీలను ప్రారంబించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంఎస్ఓ, తహసీల్దార్ విజయకుమార్, ఎంపిడిఓ రవీందర్, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా సోమవారం వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు.

### కంగ్టి మండలంలో..

కంగ్టి, మే 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంగ్టిలో సోమవారం చీఫ్ మినిస్టర్ క్రీడా పోటీలను అధికారులు, ప్రజాప్రతినిధులు క్రీడాకారులు కేరింతలు కొడుతుండగా పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు లలిత ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో తలపడే అవకాశం ఉంటుందని, అందుకు క్రీడాకారులు తమ క్రీడానైపుణ్యాన్ని చాటుకోవాలన్నారు. ఇదిలా ఉండగా ఎంపిడిఓ ముజఫరోద్దిన్ కబడ్డీ పోటీలను తనే స్వయంగా కూతపెట్టి కబడ్డీ కబడ్డీ అంటూ పోటీలను ప్రారంభించడం చూపరులు ఆకట్టుకుంది.

### జహీరాబాద్(మొగుడంపల్లి)లో..

జహీరాబాద్(మొగుడంపల్లి), మే 15, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో సోమవారం ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి చీఫ్ మినిస్టర్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి మాట్లాడుతూ మానసినక ఉల్లాసారినికి కీడలు దోహదపతాయని, క్రమ శిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు సిఎం క్రీడలను సద్విని యోగం చేసుకోవాలని, మండల స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో తలపడే అవకాశం ఉంటుందని, అందుకు క్రీడలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అరుణ మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ మహేష్, కాంగ్రెస్ నాయకులు గుండారెడ్డి, మక్సూద్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### హత్నూరలో..

హత్నూర మే 15,ప్రభాతవార్త: హత్నూర మండలంలో సిఎం కప్ క్రీడలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సిఎం కప్ క్రీడల ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు సి.హెచ్. మదన్‌రెడ్డి, రాష్ట్రమహిళా కమీషన్ చైర్మేన్ వి.సుని తాలక్ష్మారెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడకారులను, ప్రోత్సహించ డానికి, వారిలోని క్రీడప్రతిభను గుర్తించేందుకు ఈక్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. సిఎంకప్ క్రీడలు, మండల స్థాయి, జిల్లాస్థాయిలో జరుగుతాయని, అనంతరం జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడకారులు హైదరా బాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతా యని అన్నారు. క్రీడల్లో పాల్గొనడానికి వచ్చిన క్రీడకా రులను చూస్తుంటే వారిలో క్రీడల పట్ల ఉన్న అసక్తిని తెలియజేస్తుంని అన్నారు. కార్యాక్రమంలో మండల స్పెషల్ అఫీసర్,ఎంపిపి నర్సింలు, జడ్పీటిసి అంజనేయులు, స్థానిక సర్పంచ్ కె. వెంకటేశం, ఎంపిడిఓ శారద దేవి, మెదక్‌జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మేన్ చంద్రగౌడ్, మెదక్ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్‌సూర్,నాయకులు సతీష్, దుర్గారెడ్డి, వీరస్వామీగౌడ్, బుచ్చిరెడ్డి,కె.శ్రీనివాస్,దేవులపల్లి విరేశం గైడ్, అబ్దుల్ అజీజ్,మహ్మద్‌గౌస్. కిషోర్, బైసాని వెంకటేశంగుప్తా ,మహ్మద్ సోహెల్,ఆసీఫ్, సాయి. అజ్మత్‌అలీ (అజ్జు), కిషన్‌గౌడ్, నవీన్‌గౌడ్,వై. లక్ష్మన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా శాసనసభ్యులు సి.హెచ్.మదన్‌రెడ్డి, రాష్ట్రమహిళా కమీషన్ చైర్మేన్ వి. సునితాలక్ష్మారెడ్డిలు వాలీబాల్ సర్వుచేసి క్రీడలను ప్రారంభించారు.

## దేహదారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయి

పాపన్నపేట, మే 15, ప్రభాతవార్త: క్రీడలు దేహదారుఢ్యానికి ఉపయోగపడటమే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహపడతాయని ఎంపిడిఓ జగదీశ్వరచారి అన్నార. సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో మండల స్థాయి సిఎం కప్ పోటీలను క్రడా పతాకాన్ని ఆవిష్కరించి ఎంపిడిఓ క్రీడలను ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే సిఎం కప్ క్రీడాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగళవారం కబడ్డీ, బుధవారం ఖో-ఖో , అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలన్నారు. క్రీడాకారులకు తగు సౌకర్యాలు (మంచి నీరు, భోజనం) ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పాపన్నపేట ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, మిన్‌పూర్ సర్పంచ్ లింగారెడ్డి, ఎంపిఓ లక్ష్మీకాంత్‌రెడ్డి, సిహెచ్ఓ చందర్, మండల నోడల్ అధికారి అంజాగౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రమోహన్, మధు, రవి, వినోద్, ప్రభాకర్, రేణుక, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### గ్రామీణ క్రీడల ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట
### క్రీడలను ప్రారంబించిన ఎమ్మెల్యే

రామచంద్రాపురం, మే 15, ప్రభాతవార్త: గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం సిఎం కప్ మండల స్థాయి క్రీడలను బిహెచ్‌ఈఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా చేరుకుని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17వ తారీఖు వరకు క్రీడలు కొనసాగుతాయని, మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా స్థాయిల పోటీలకు ఎంపిక చేస్తారని, అందుకు క్రీడాకారులు పోటీల్లో ప్రతిభ చాటుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, తహసీల్దార్ జయరాములు, జీహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ బాలయ్య, తెల్లాపూర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, బిఆర్‌ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, నగేష్, పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, శ్రీశైలం, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు ఆల్‌ద బెస్ట్ చెబుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృశ్యం



మొగుడంపల్లిలో సిఎం క్రీడలను ప్రారంబిస్తున్న ఎంపిపి ప్రియాంక దృశ్యం



కంగ్టిలో సిఎం క్రీడలను కబడ్డీకూత పెట్టి ప్రారంభిస్తున్న ఎంపిడిఓ దృశ్యం



క్రీడలను ప్రారంభిస్తున్న సునీతాలక్ష్మారెడ్డి,మదన్‌రెడ్డిలు



సిఎం క్రీడ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపిడిఓ జగదీశ్వరచారి దృశ్యం



విలేఖరులతో మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇంచార్జి రాజేష్

## గ్రామ స్థాయిలో జనసేన కమిటీలు : రాజేష్ యడమ

రామచంద్రాపురం, మే 15, ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై ఉద్యమించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జనసేన నియోజకవర్గ ఇంచార్జి రాజేష్ యడమ అన్నారు. రామచంద్రాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి రాజేష్ యడమ మాట్లాడుతూ నియోజకవర్గంలోని జీహెచ్‌ఎంసీ, మున్సిపాలిటీ, గ్రామ స్థాయిలలో కమిటీలను వేస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, సమస్యలు పరిష్కరించడంతో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. జనసేన నాయకులు చంద్రకాంత్, శ్రీకాంత్, శ్రీరామ్, మనోహర్, మహేష్, లక్ష్మణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబ సభ్యులకు చింత ప్రభాకర్ పరామర్శ

సదాశివపేట, మే 15, ప్రభాతవార్త: తిరిగిరాని లోకాలకు చేరిపోయిన నంది కంది ఎంపిటిసి సభ్యులు బి సునీత మరిది, మండల బిఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేఘన సుదాకర్ సోదరుడి కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శించారు. సోమవారం ఎంపిటిసి నివాస గృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుడి చిన్నారులు దగ్గరకు తీసుకుని తలను నిమురుతూ ఓదార్చారు. కార్యక్రమంలో ఎంపిపి తొంట యాదమ్మ కృష్ణయ్య, మాజీ సొసైటీ చైర్మన్ సుధీర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు అలనం లలిత, సర్పంచ్ యేసయ్య, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి రాజు ఆర్థిక సహాయం

సదాశివపేట, మే 15, ప్రభాతవార్త: మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బేగరి రవిళ భర్త ఇటీవల విద్యుత్ షాక్‌తో అనంతలోకాలకు చేరిపోయాడు. మృతుడికి ఇద్దరు సంతానం. బేగరి రవిళ కుటుంబం నిరుపేదలు కావడంతో పూట గడవడం కష్టంగా ఉందని తెలుసుకున్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు సోమవారం బాధిత కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. నిరుపేదలకు అండగా ఉండటం మనశాంతిని ఇస్తుందని, పేదలను ఆదుకోవడంలో ఉన్న సంతోషం మరెక్కడ దొరకదని రాజు వివరించారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, బిఆర్‌ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

జహీరాబాద్, మే 15, ప్రభాతవార్త: బిఆర్‌ఎస్ పార్టీలో క్రీయ శీలక సభ్యత్వం గల పట్టణంలోని బాగారెడ్డిపల్లికి చెందిన టేకి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందటంతో సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు 2లక్షల చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు అందచేశారు. బిఆర్‌ఎస్ కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తలే బిఆర్‌ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ జడ్జీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, ఇప్పెపల్ల సొసైటీ చైర్మన్ దాసిర మచ్చందర్, ఎసఅత్సి సెల్ అధ్యక్షులు బండి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## సెల్‌ఫోన్ దొంగ రిమాండ్

సదాశివపేట, మే 15, ప్రభాతవార్త: బస్సుకోసం ఎదురుచూస్తున్న మహిళ చేతిలోని సెల్ ఫోన్‌ను తస్కరించి పారిపోయి వ్యక్తిని సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సదాశివపేట ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... ఈ నెల 10వ తారీఖున జహీంరాబాద్ మండలం పస్తాపూర్‌కు చెందిన అవుసలి పద్మజ సదాశివపేటకు వచ్చిన తన స్నేహితురాలని కలిసి తిరిగి జహీరాబాద్ వెళ్లేందుకు పట్టణం లోని ఆర్టీసి బస్టాండులో వేచి చూస్తున్న క్రమంలో మునిపల్లి మండలం బుదేరా గ్రామానికి చెందిన వడ్ల శ్రీశైలం మహిళ చేతిలోని ఫోన్‌ను లాగే సుకుని పారిపోతుండగా ప్రతిఘటించిన పద్మజను నెట్టేసి పారిపోయాడన్నారు. బాధితూరలు పద్మజ ఫిర్యాదు మేరకు నాదు కేసు నమోదు చేసి సోమవారం వహనాలు తనీఖి చేస్తున్న క్రమంలో సెల్‌ఫో న్‌ను తస్కరించిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించి నట్లు ఎస్సై వివరించారు.

## పేదోళ్ల ఆరోగ్యానికి సిఎంఆర్‌ఎఫ్ అండ : చింత ప్రభాకర్

సదాశివపేట, మే 15, ప్రభాతవార్త: పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అండగా నిలుస్తున్నాయని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో మండలానికి చెందిన 17 మందికి 6లక్షల 11వేల రూపాయల ఎల్ఓసిలను అందచేశారు.

### రూ.20లక్షలతో గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి శ్రీకారం

మండలంలోని ఇసురుతాబాద్ గ్రామంలో కొత్త పంచాయితీ భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతోందని ఆనందం వ్యక్తం చేశారు రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలు అందుకుంటోందని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి తొంట యాదమ్మ కృష్ణయ్య, ఎంపిడిఓ పూజ, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ సుధీర్‌రెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ఎంపిఎం నారాయణ, ఎంపిటిసి సత్యనారాయణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్, సర్పంచ్‌లు యేసయ్య, శ్రీహరి, శ్రీనివాస్, హనుమంత్‌రెడ్డి, నల్లల కుమార్, దశరథ్, అశోక్, సలావుద్దీన్, మాజీ సర్పంచ్‌లు మాణిక్, బాలరాజ్, నగేష్, రాజు, రాందాస్, నబిమియా, సామేల్ పాల్గొన్నారు.



కొత్త పంచాయితీ భవన నిర్మాణానికి పూజలు చేస్తున్న చింత ప్రభాకర్ దృశ్యం

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధ సాధువు మృతి మృతి

ఝరాసంగం, మే 15, ప్రభాతవార్త: చికిత్స అందుకుంటూ గుర్తు తెలియని వృద్ధ సాధువు మృతి చెందిన సంఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమానికి గుర్తు తెలియని వృద్ధ సాధువు (70-75) వచ్చి ఈ నెల 5వ తారీఖున వచ్చి ఉన్నాడు. ఈ నెల 7వ తేదీన ఆశ్రమ ఆవరణలోని పశువుల పాకలో ఆ గుర్తు తెలియని సాధువు స్పృహకోల్పోయి పడి ఉండటాన్ని గమనించిన ఆశ్రమం ఇంచార్జి కోట వెంకటేశం 108కు సమాచారం ఆదించడంతో వాహనం ఆశ్రమానికి చేరుకుని గుర్తు తెలియని వృద్ధుడిని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న గుర్తు తెలియిన వ్యక్తి ఆదివారం అర్ధరాత్రికి తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపర్చినట్లు ఝరాసంగం ఎస్ఐ పేర్కొన్నారు.

## మండల టాపర్ దివ్య చదువుకు ఖర్చు భరిస్తా

### విద్యార్థిని సన్మానించి భరోసా కల్పించిన ఎమ్మెల్సీ

పాపన్నపేట, మే 15, ప్రభాతవార్త: ఇటీవల విడుదలైన ఎస్‌ఎస్‌సి వార్షిక పరీక్షల ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థి దివ్య ఉన్నత చదువుల ఖర్చంతా తానే భరిస్తానని ఎమ్మెల్సీ, ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాజకీయ కార్యదర్శి శేరి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం దివ్య నివాస గృహానికి చేరుకుని విద్యార్థిని అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఆర్థిక సహాయాన్ని అందించారు. హవేలి ఘన పూర్ మండలం పోచమ్మరాల్‌క చెందిన విద్యార్థి దివ్య చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా వ్యవహరిస్తుంది. విద్యార్థిని దివ్య మాతృమూర్తి బండ్లకాడి చంద్రకళ అనారోగ్యంతో మృతి చెందగా భార్య మృతిని జీర్ణించుకోలేని తండ్రి సాయిలు సైతం నెల రోజుల వ్యవధిలోనే తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. తల్లిదండ్రులను కోల్పోయిన దివ్య చదువుపై ఉన్న మమకారంతో బాధను తట్టుకుంటూ అమ్మమ్మ ఊరైన మండలంలోని పొడ్చన్‌పల్లికి చేరి విద్యను ఆర్జిస్తూ వస్తోంది. దివ్య మండల టాపర్‌గా నిలిచిన దివ్య చదువు ఖర్చును భరిస్తానని సుభాష్‌రెడ్డి విద్యార్థినికి భరోసా కల్పించారు.



విద్యార్థిని దివ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దృశ్యం

### 2 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని అధిగమించిన బౌల్ట్

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేకిన్ ఇండియా కార్యక్రమానికి అనుగుణంగా దేశీయ కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం బౌల్ట్ భారత్‌లో 2 మిలియన్ యూనిట్లను విజయవంతంగా అదిగమించింది. ప్రొడక్ట డిజైన్ నుంచి ఇంజనీరింగ్ వరకు ఉత్పత్తుల అసెంబ్లిం గ్ వరకు బౌల్ట్‌ఉత్పత్తుల నాణ్యతలో రాజీపడకుండా దేశంలో తన ఉత్పత్తు తయారీ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేసింది. 2023 చివరి నాటికి 70శాతం ముడి పదార్థాల స్థానికీరణను సాధిం చాలని లక్ష్యంగా పెట్టుకుంది.